# ఇంకుడు బతుకులు

బత్తుల ప్రసాద్



సీకటి పన్నంక గొల్లీది గమిన్లో, ఒగిసొగిసి పిల్లోల్లు కలుకు భజన, కోలాటం నేర్సుకుంటాండిరి. సాకలొల్ల రంగయ్య కోలలు సేత బట్టుకొని "కిట్టమ్మా గోపాల బాల కిట్టమ్మా బహు నందకుమారి నీవు కిట్టమ్మా!" అంటా పాడతాంటే నేర్సుకుంటాన్న పిల్లోల్లు గూడా, దాన్ని మల్లీ పాడతాండిరి. ఆ పాటలు 'ఇంటింటి సంగటి దిని ఎల్లెలకల పండుకుంటే సాప సరక్కుమన, గోసి పురక్కుమన అనే ఇషయం కొన్ని జీవితాల గురించి చెబుతాన్నట్టనిపిచ్చ.

## నేర సామ్రాజ్యం



**ఆర్. ఈశ్వరరెడ్డి I.P.S.**
(ఎస్పీ: ఇంటెలిజెన్స్)

### స్నఫ్ వీడియో
### (SNUFF VIDEO: బ్లూ ఫిలిమ్)

పాత్రల నటనద్వారాకాక, వాస్తవంగా ఘోరమైన హత్యలను, మానభంగాలను, అసహజమైన లైంగిక చర్యలను క్రూరంగా చిత్రీకరించి నిర్మించిన చట్ట వ్యతిరేకమైన వీడియోలను లేదా చలన చిత్రాలను స్నఫ్ వీడియో, స్నఫ్ ఫిల్మ్ పేరుతో పిలుస్తున్నారు. యదార్థదృశ్యాలను చిత్రీకరించి నిర్మించిన స్నఫ్ చిత్రాలు 1970 దశకంనుండి పంపిణీలో ఉన్నాయి. స్నఫ్ చిత్రాలను నిర్మించేందుకు బాలలను అపహరించే ఒక గ్యాంగును 1990లో ఈస్ట్ లండన్ పోలీసులు కనుగొన్నారు. బ్రిటన్‌లో 1980 దశకంలో కొంతమంది బాలురు కనిపించకుండాపోయిన సంఘటనలతో ఈ గ్యాంగుకు సంబంధా లున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

స్నఫ్(Snuff) అంటే అంతమొందించు, నాశనం చేయు అనే అర్థముంది. ఈ అర్థాన్ననుసరించే స్నఫ్ వీడియో పదాన్ని వాడుకలోకి తెచ్చారు.

స్నఫ్ వీడియో చట్ట వ్యతిరేకమైనది; నేరం. కొన్ని సినిమాలు సెక్స్ హింసాత్మక దృశ్యాలు, క్రొత్తకొత్త పద్ధతులలో నేరాలు చూపిస్తుంటాయి. చట్టపరిధిలోనే ఉండి చట్టబద్ధంగా చర్య తీసుకోవడానికి వీలు కానటువంటి ఇటువంటి హింసాత్మక చలన చిత్రాలను స్లాషర్ మూవీస్(Slasher Movies) అంటారు. వీటిలో మితిమీరిన హింసాదృశ్యాలు ...కత్తులతో నరకడం, కొరడాలతో కొట్టడంవంటివి పుష్కలంగా ఉంటాయి. హింసాత్మకమైన నేరాలు ఎక్కువగా ఉండి యువతలో అటువంటి నేరాలను చేయడానికి ప్రేరణ కలిగిస్తాయి. యువతరాన్ని తప్పుదోవ పట్టించే ఇటువంటి చలనచిత్రాలకు వ్యతిరేకంగా ప్రజలు తరచుగా నిరసన, ఆందోళన వ్యక్తం చేస్తుంటారు.

భజాన పుల్లయ్య తాళాలు చేతపట్టుకుని "అరె తయ్యకు తద్దిమి తా! అదిగో సూడుము ప్రాణనాథా బెదరకా తానున్నది!" అంటా భజన నేర్పిచ్చాండ. వయసు మళ్లిన పెద్దోళ్లు తమ పిల్లోల్ల పనితనం సూచ్చాండిరి. కోలాటాలు, సెల్లాటాలు లేనోళ్లు పండుకోడానికి మంచాలేసుకుంటాంటే అప్పటికే కొందరు మంచాల మీద కూకొని యవ్వారాలు జేచ్చాండిరి.

సుబ్బులు తెల్లటి శీర కట్టుకోని, నెత్తినిండ మల్లెపూలు పెట్టుకోని ఈదంబడి నడ్సుకుంటా వచ్చాండ. సుబ్బులు ఏసుకున్న పొడవాటి జడ తడకు చెరువు కాన్నుండి మిట్టమింద వచ్చి సగిలేట్లో కలిసే నల్లవాగు మాదిరి నెత్తికాన్నుండి పిర్రల మీద నుండి పిక్కలకాడికి యాలబడి అట్టిట్ట ఊగుతాండ. ఆమె ఏసుకున్న సోకు సెప్పులు కోలాటం కోలల దరువు మాదిరి టక్కుటకా, టక్కుటకా అంటాండ. ఈ సప్పుడు విని మొరుగుదామనుకున్న ఈది కుక్క, సుబ్బుల్ని సూసి తోకాడిచ్చి తన పెంటికుక్క కాడికి పోయి కుశాల పడబట్ట. పగులంతా సేలంబడి సెట్లంబడి తిరిగి సాయిటికాడ అరుగుమీద కూకోని బంగాకు నల్సుకుంటాన్న పీరిగాడు, కమాల్ సుబ్బుల్ని జూసి "అబ్బ! ఏముందిరా... దీనెక్క!" అని అబ్బిళ్లు కొరికి గింజుకుండిరి. కోలాటం, చెక్కభజన నేర్సుకుంటాన్న ఒగ్గిసి పిల్లోళ్లు సుబ్బులు ఆతట్టు రాడం జూసి అడుగు తొక్కడం ఒక్క రవ్వ జాచ్చి జేసిరి. ఆ దెబ్బకు దుమ్ము లేసె. సెట్టిగారి ఈదిలో బానెడు కడుపేసుకుని నులకమంచం మీద అడ్డం గూకొని ముక్కుతోనే కాకుండా కిందనుండి గూడా గాలిడుచ్చాన్న కొంటోళ్ల ఆంజనేయులు "సుబ్బులూ! యాడికో పోతాండవు?" అనె కడుపు దుద్దుకుంటా.

సుబ్బులు ఆగకుండా వాటంగా ఓ నగు నగ. మంచం వాలుచ్చాన్న బుడ్డ సెంచన్న మనవడు సుబ్బుల్ని జూచ్చా మంచం వాల్చడం మర్సిపాయ. ఈదుల్లో కొందరు ఆడోళ్లు మెటికలు ఇరుచ్చాండిరి. వగ్గిసి పిల్లోళ్లు సెతురుమాటలేచ్చాండిరి. అయితే సుబ్బులు ఇయ్యేమి పట్టిచ్చుకోకుండా కూసుకుంటే కూస్కోనీ. వాళ్ల నోటి తుత్తరకు నేనెందుకు అడ్డం బోవాల అనుకుంటా కొండిగాని ఇంటితట్టు పాయ.

సుబ్బులు అసలు పేరు సుబ్బలచ్చిమి. అయితే ఊర్లో అందరికి ఒకే వర్సయితది గాబట్టి సుబ్బులు అని పిలుచ్చాండిరి. యాన్నుండి వచ్చిందో తెల్దు గానీ, ఓరోజు సాయంత్రం కడప గిద్దలూరు బస్సులో వచ్చింది. సుబ్బుల్ని సూచ్చే అప్పుడప్పుడే నిక్కర్లిడిసి అడ్డపంచలు కట్టుకుంటాన్న పిల్ల నాయాల్ల కాన్నుండి, పంచ ఊడితే ఎగ్గట్టుకోలేని ముసలోల్లదాంక జొల్లు కారుచ్చాంటరు. సుబ్బులు సామాన్య సోగ్గత్తె కాదు. ఊర్లో ఉండే ఎగతాళి నాయాల్ల మాటల్లో చెప్పాలంటే ఒంగోలు మేలుజాతి ఆవు మాదిరుంటది. మోటు పని చేసుకుంటా, నల్లతుమ్మ మొద్దులమాదిరుండే ఆ ఊరి ఆడోళ్ల మద్దన, బీడు సేలో పుట్టిన మర్రిమానులాంటిది. అందుకే ఊర్లో ఉండే మొగోళ్లందరు కానని కుక్కకు మాయ దొరికినట్లు సుబ్బులు మోజులో పడిరి. ఆ ఊర్లో రౌడీజం జేసే కొండిగాడు మాయమాటలు చెప్పి, బెదిరిచ్చి దాన్ని పెట్టుకుండ. అయితే వాడు తాగుబోతాడు కాడంతో వాడు తాగిపడిపోయినపుడు, ఊర్లో లేనప్పుడు సుబ్బులు ఇంగొకళ్లకాడికి పోతాండ. ఒకడు డబ్బులిచ్చి పండుకుని ఆనందపడ్తాంటె, ఇంకొందరు సుబ్బులు అందం గురించి ఆమె ఇచ్చే సుకం గురించి సెప్పుకుని ఆనందపడ్తాండిరి. ఒగ్గిసి పిల్లోల్లు సుబ్బుల్ని తల్సుకుని సుకపడ్తాండిరి. ఆమె ఒక్కరోజు కనిపియ్యకపోతే ఊరంతా సప్పబడ్తది. అట్ల సుబ్బులు ఊరందరికి ఏదోరకంగా పనికొచ్చాండ.

పరమట పక్క నల్లమల కొండ, తూరుపున ఊరకొండ ఈ రెంటి మద్దన ఉంది కలసపాడు. ఆ ఊరికి ఆ పేరు ఎట్ల వచ్చిందో తెలియదు కానీ, రెండు కొండల నుండి వచ్చే వాగులు ఆ ఊరిపైన కలుచ్చయి. ఆ వాగు పేరు సగిలేరు. కలసపాటికి ఎనకపక్క సుబ్బులు కొంకులకాడికి యాలాడే జడమాదిరి ఊరెనకంబడి పారతాంటది. ఆపక్క సముద్రం, నది, వాగు అన్నీ అదే.

ఒయ్యారంగా మెలికలు తిరుగతాన్న ఏట్లో తెల్లార్న కాన్నించే పన్లు జరుగుతుంటయి. కొండనుండి మాడపాకులు, ఎదురుబొంగులు తెచ్చి నానపెట్టుకుండేటోల్లు, రెంటేల కూచ్చుండేటోళ్లు ఒకపక్క, మోకాలు కడుక్కుండేటోల్లు, ఎద్దులను, బరుగొడ్లను కడిగేటోల్లు, ఈదులాడేటోల్లు, కుండలు సెయ్యడానికి మట్టి తవ్వకుండేటోల్లు పైటాలదాక

వుంటరు. పైటాలకాన్నుండి మోటార్లతో సేలకు నీళ్లు కొట్టుకుండేటోల్లు, ఊర్లో గుడ్డలుతికే సాకలోల్లతోపాటు, జలజల పారే నీళ్లల్లో పిల్లనాయాల్లు బండలకింద సేతులుపెట్టి వునుగుతాండిరి. కొందరు గాలాలేచ్చాండిరి. సీకటి వడేతప్పుడు తయారువన్న సుబ్బులు మాదిరి ఏరు గూడ ఎలుగు సీకట్ల నడుమ సూడసక్కంగ అనిపిచ్చాండ. సుబ్బులుకోసం ఒగ్గిసి పిల్లోల్లు తొక్కులాడ్తాన్నట్లు ఏట్లో ఉండే శావలు బో కెలకలేచ్చాంటయి. సన్నటి గాలికి నుదురుమీద ఎంటికలు కదలాడ్తాంటే సుబ్బులు ఎంత సోగ్గా ఉంటదో, వారలంబడి పెరిగిన తుంగ, జంబు కదలాడ్తాంటే ఏరు గూడ అట్టనే అనిపిచ్చాండ. సగిలేటి నీళ్లు టెంకాయనీళ్ల మాదిరుంటాయని ఎర్రనీళ్లు వచ్చినా కూడా సిల్లగింజ ఏసుకుని తాగుతాండిరి.

కొండిగాడు సబ్బులుకాన్నే ఎక్కువ వుంటాండ. దాంతో వాని పెండ్లాం ఎంగటమ్మ సుబ్బుల్ని పట్టుకుని కొట్టినంత పన్జేశ. ఆ ఈదిలో వున్న మిగతా ఆడోల్లు గూడ నోటికొచ్చినట్లు సెడ్డసెడ్డ కూతలు తిట్టిరి. దీంతో రోజూ మా యిండ్లలో కొట్లాటలయితాండాయని సాపిచ్చిరి. రాన్రాను సుబ్బులు దెబ్బకు ఊళ్లో బో కొట్లాటలయితాండ. దాంతో పెద్దమనసులంతా ఓరోజు సాయంత్రం సాయిటికాడ చేరి పంచాయితి పెట్టిరి. పంచాయితికి వచ్చిన పెద్దమనుసుల్లో సుబ్బారెడ్డి, కోంటోల్ల ఎంకటేసులు, తురకోళ్ల ఉసేన్ పీర ఉండిరి. వీళ్లంతా సుబ్బులు మీద మనసుండి సందు దొరక్క గమ్మునున్నోళ్లు. వీళ్లు ముందు అనుకున్నట్లే పంచాయితిని మూడు ముక్కల్లో తేల్సిరి.

"ఊళ్లో సంసారాలన్నీ చెడగొడ్తాంది. దీన్ని ఊళ్లోనుండి తరమాల!" అనె సుబ్బారెడ్డి.

"ఆడమనిసి, పాపం పున్నం సూడకుండా అట్టిట్ట ఎల్లగొడ్తావు?" అనె ఎంకటేసులు ఒక్కరవ్వ జాలిగా.

"పాపం, పున్నమని సూచ్చా కూకుంటే, ఊరంతా పాడుజేసేటట్టుంది!" అనె సుబ్బారెడ్డి.

"ఆఁ... ముందు మన బంగారం మంచిదయితే, దాన్నేమైన అనేదానికుంటది. సిత్తకార్తిలో కుక్కల మాదిరి దానెంట బడ్తాంటె అది గాంగ ఏం జేచ్చది?" అని ఎంకటేసు సుబ్బులుకు ఒత్తాసు వలికె.

"ఊరుకోండి, మీరెందుకు ఊర్కనల్ల అర్సుకుంటరు. ఆ యమ్మిని ఊరి బయట ఉండమంటే సరిపోలా!" అని ఉసేన్ పీర నాయం జెప్పె.

ఊరిమద్దెన కాపురమంటాన్న సుబ్బులుకాడికి పోడం కుదరక ఊరి బయటయితే సయ్గ్గా దానికాడికి పోయిరావచ్చుననుకునేవాళ్లంతా ఇదైతే నాయంగుంటదనిరి.

తలారి ఓబిగాన్తో సుబ్బుల్ని ఊరి బయట కాపరం పెట్టమని చెప్పంపిరి. నాలుగు రోజులు తిరక్కుండా సగిలేటి పక్కన సుబ్బులు కొట్టమేసుకుండె. ఆడ జేరినకాన్నుండి సుబ్బులు యాపారం జోరందుకుండ.


కాలం వడ్లమిషన్‌గాను మాదిరి గిర్రున తిరిగె. సుబ్బులు వయసుమింద వడి ముసిల్దాయె. ఊళ్ల మొగోళ్లు దానిగురించి పట్టించుకోడం గూడ తగ్గిపాయె. సుబ్బులు వొగిసిలో సంపాయిచ్చిందంతా కొండిగాడు తాగి ఆయిపిచ్చాండ. అట్ట చెయ్యగాకని చెబితే గొడ్డును బాదినట్టు బాత్తాండ. దాంతో వానికి ఎదురు తిరగలేక గమ్మునుండ.

ఓసారి రెండ్రోజులు వాన ఇడ్సకుండ కురిసె. దాంతో పెద్ద వాగొచ్చి, వాగుపక్కనున్న సుబ్బులు ఇండ్లు కొట్టకపోయి మొండిగోడలు మిగిల. జండాకట్ట లోతున్న గుండాలన్ని బూడకపాయ. సుబ్బులు బతుకుమాదిరి ఏరు అవతారం గూడా మారిపాయె. ఏటి ఒడ్డున తుంగ, జంబు నామరూపాల్లేకుండాయ. వాగునిండా ఇసిక జేర. ఆ ఇసిక మీద పారతాన్న నీళ్లతోనే ఊళ్లోవాళ్లు తమ వనులు కానిచ్చుకుంటాండిరి. ఇసిక ఎల్లేసి నీళ్లకు గుండాలు తవ్వదామని ఎవుడూ పట్టిచ్చుకోకపోయిరి.

మలేరియ ఉన్నానికి జరమొచ్చినట్లు రాయలసీమకు ఎవుడు వచ్చే కరువు మళ్లా వచ్చె. ఎండాకాలం రాకుండానె ఏట్లో నీళ్లెండిపాయ. మడుగులున్నకాడ మోటార్లు పెట్టి ఉన్న నీళ్లు మొత్తం కొట్టిరి. ఏట్లో సుక్క నీళ్లు గూడా లేకపాడంతో బాగా పారతాన్నప్పుడు నీళ్లతో తమ వనులు చేసుకుంటాన్నోళ్లు ఏటితట్టు కూడ సూడకపోయిరి. 'ఏటికెందుకురా? దానక్క... దానాలి... ఉన్నవున్నానికి ఎండిపాయ!' అని తిట్టడం తిరుక్కుండిరి.

వాగుకు కొట్టుకునిపోయి మిగిలిన మొండిగోడల్ల తుమ్మకట్టెలు టెంకాయమట్టలు అడ్డం జేసి దానిపైన చెరుకు తోటలకాన్నిండి ఎండిపోయిన వాడ తెచ్చేసి పారకంపతో దడి కట్టుకుండ. ఊళ్లో వాళ్లెవురో ఒక కుక్కిమంచ మిచ్చిరి. రోజురోజుకూ బతుకీడ్సడం బరువయితాండ. వొగిసిలో ఉన్నప్పుడు "ఎంత బాగుండావే నీ యక్క ..." అని చెవికాడ గుసగుసలాడినోళ్లు, "నువు ఊఁ అనే... నిన్ను పెండ్లి జేసుకుంటా" అని పుచుక్ పుచుక్ మని ముద్దుకున్నోళ్లు ఎవురూ గూడ సుబ్బుల్ని ఆదుకోకపోయిరి. ఎప్పుడన్న ఎదరువన్నా, యాడ పలకరిచ్చదోనని కొందరు దాక్కుంటాండిరి.

సుబ్బులుకు తిండి దొరగడం గూడ బరువాయె. దాంతో ఓ రోజు ఏటవతల వున్న ముగ్గు గుంతల్లో మట్టి మోసే వనికి పాయ. అది సేతగాని వనిగాడం, దానికి తోడు ఎండ సరసర కాలుచ్చాండడంతో మద్దానానికల్లా ఎనిక్కి తిరుక్కుండ. రోడ్డు దాటి సగిలేట్లోకి వచ్చారకల్లా ఏట్లో ఇసిక నేలకింద మంటపెట్టినట్లు పొగలు కక్కుతాండ. ఆ ఇసికలో సత్తువ లేని కాళ్లతో అడుగు దీసి అడుగెయ్యలేక కండ్లు తిరిగి కిందవడ. రోల్లు వగలగొట్టేట్టుండే రోయినికార్తె ఎండ గాడంతో ఆయాలప్పుడు ఆ దోవన ఎవురూ రాకపోయిరి. లేజ్జామంటే కాళ్లు, సేతులు కదలకపాయ. అట్టనే మగతగా సానాసేపు వండుకున్నంక కొండిగాడు



పీకలకాడికి తాగి సేత్తో సారాయి సీసా పట్టుకుని "తుమ్మచెక్క సారాయిరా... దీనెమ్మ దీనికెంత కైపాయరా!" అంటా పాడుకుంటా ఆ దావన వచ్చాండె.

కొండిగాని గొంతు ఇన్న సుబ్బులుకు పానం లేసొచ్చినట్టయి వాని పిలుజ్జామని పయాసపడ. నోరు తేర్సుకుండ గానీ, అది పిడశకట్టుకున్న దాన్న నోట్లోనుండి మాట పెగల్ల. మెల్లగ సెవులు దిమ్మెక్కుతాండ. కొండిగాడు లోకాన్ని పట్టిచ్చుకుండేట్టు లేడు. నాటు సారాయి ఎండకు బాగా ఎక్కిండ... కొండిగాని పాట మెల్లంగ దూరమాయ.

సందు దొరికినప్పుడు ఫాక్షనిస్టు ఎదుటోనిమీద పతాపం చూపినట్లు ఎండ నిప్పులు సెరగబట్టె. ఆ దెబ్బకు సుబ్బులు కాళ్లు, సేతులు సాదీనం తప్పుతాండ. కాసేపటికి సుబ్బులు పానం గంగ లేని ఏట్లో గాలికి కల్సిపాయ. ఇంగ తన పనయిపోయింది అన్నట్టు, వొగిసిలో వున్నప్పుడు సుబ్బులు గుడిసెలో దూరి పనయినంక చెరచెర పోయే పెద్దమనుసులమాదిరి సూర్యుడు పరమటి కొండల్లోకి జారిపాయె. పనులు ముగిచ్చుకుని ఏటి దావన ఊళ్లోకొచ్చాన్న జనం కొందరు సుబ్బుల్ని సూసీ సూడనట్టు పోయిరి. కొందరు సూడకుండానే పోయిరి.

కాసేపుటికి గడ్డిమోపు ఎత్తుకుని వచ్చాన్న కొందరు ఆడోల్లు సుబ్బుల్ని జూసి ఆగిరి. వాళ్లల్లో కొండిగాని పెళ్లాం ఎంగటమ్మ గూడా వుండ. సుబ్బులు పడుకున్న వాటం ఒక్కరవ్వ వారా ఉండంతో, వాళ్లల్లో ఒకామె "ఓ సుబ్బులు.... ఓమ్మేయ్!" అని ఒక్కరవ్వ గట్టింగ పిలిసె. సుబ్బులు పలక్కపోడంతో నెత్తిమీద ఉన్న గడ్డిమోపు దించి ఆదలబాదల వచ్చి సుబ్బులు రెట్టపట్టుకుని కదిలిచ్చె. పలక్కపోడంతో చెయ్యి పైకెత్తె. ఎత్తిన చెయ్యి అట్టనే కింద బడె. అది జూసి అందరూ గబగబా గంపలు దించి "ఏమయిందమ్మా?" అనుకుంటా సుబ్బులు అంచుకు వచ్చిరి.

"ఏమయిందమ్మా?" అనడిగె కొండిగాని పెళ్లాం ఎంగటమ్మ.

"సచ్చిపోయింది!" అని చెప్పె ముందు చెయ్యిపట్టుకున్నామె.

ఎంగటమ్మ వచ్చి సుబ్బులు ముక్కుకాడ చెయ్యిపెట్టె. శరీరం సల్లగ తగిలె. ఎంగటమ్మ కల్లంబడి జలజల నీళ్లు వాటంతట అవే వచ్చె. ఆ దావన బోతన్న కమాల్, పీరయ్యలు ఆడోళ్లు గుంపుగా ఉండం జూసి, ఏందో జరిగిందనుకుంటా వచ్చి "ఏమైంది ఎంగటమ్మా?" అనడిగిరి.

"సుబ్బులు సచ్చిపోయిందన్నా!" అని మిగతా ఆడోల్లు చెప్పిరి.

"ఎట్ట జరిగింది?" అనడగిరి.


"ఏమో, మేము చేలకాన్నుండి వచ్చాంటే ఈడ పడుందన్న!"

"పొద్దన మేము చేనికాడికి పొయ్యేతప్పుడు మాకు అదాటయింది. యాడికి పోతాండావంటే, ముగ్గు గుంతల్లోకి పనికి పోతాండ" అని చెప్పింది. అన, గొల్లోల్ల పుల్లక్క "ఉండండి గుడిసెకాడికి పోయి మంచం తెచ్చం!" అన.

"తే, పొంద్రన్న! ఇట్టాటోళ్లకు చేచ్చే పున్నెమెచ్చేది!" అనె కుమ్మరోల్ల పెంచలమ్మ.

కమాల్, పీరిగాడు మంచం ఎత్తుకుని వచ్చాంటే, ఇసయుం తెల్సుకున్న ఇంగిద్దరు మొగోల్లు ఎంటబడి వచ్చిరి. అందరు కల్సి మంచం ఎల్లెలక ఏసి దానిమీద సుబ్బులు శవాన్ని పండుకోబెట్టిరి. నలుగురు మొగోల్లు నాలుగు పక్కల పట్టుకోని సుబ్బులు కొట్టంకాడికి తీసుకపోయిరి. ఇంటి వాకిటికాడ పండుకోబెట్టి దువ్వటి కప్పి నెత్తికాడ ఆందవు దీపం ఎలిగిచ్చిరి. ఆ రాత్తిరి కమాల్, పీరయ్య ఇంగా నలుగురైదుగురు మొగాళ్లతోపాటు కొండిగాని భార్య ఎంగటమ్మ కూడా ఆడనే ఉండె. రాత్తిరంతా మంటేసుకుని కూచ్చుండిరి. తెల్లారినాక పోలీసులు, పెద్దమనుసులు వచ్చి పంచనామ చేసేటప్పటికి పైటాల అయిపాయె.

తెల్లారినప్పటి నుండి ఆకాశం మబ్బుపట్టి ఉండె. ఎప్పుడు వాన పడ్తదో అన్నట్లుండె. ఎంగటమ్మ, ఇంగా నలుగురైదుగురు ఆడోల్లు సుబ్బులు శవానికి నీళ్లుబోసి అలంకరిచ్చిరి. ఈటన్నిటికోసం ఊళ్లోవాళ్లు తలా ఇంత ఏసుకునిరి.




శవాన్ని బూడ్చాల్న, కాల్చాల్న...? ఏ కులమోళ్లు... గోరిలల్లా చెయ్యాలబ్బ అని ముసుగుంట్లబడిరి.

"యాడ జేచ్చే ఏముందిలేంద్రా మంచి కులంలోనే పుట్టినట్టుంది. కాకపోతే కడుపాత్రం కోసరం ఇట్టయింది గానీ, ఏ ఆడ కూతురైన ఇట్టాటి బతుకు బతకాలనుకుంటదా!"అనె ఒకామె.

"అట్ట జేచ్చే ఏమి, ఒకరి జోలికి గానీ, తెరువుకు గానీ బొయ్యేది కాదు. ఎవురెన్ని మాటలన్నా నవ్వుకుంటా పోతాన్నదే గానీ, ఎవుర్నీ గాని పల్లెత్తు మాట అని ఎరిగింది కాదు. ఏదో దాని కర్మ బాగాలేక ఇట్టయింది గాని, బాగా ఉన్నోల్లింట్లోనే పుట్టిందంట. పెళ్లి చేసుకుంటానని నమ్మిచ్చి తెచ్చుకున్నాడు. మద్దెలో ఇడిచ్చే బతకడానికి ఇట్టాటి పని చేసింది!" అనె సుబ్బులు గతం గురించి ఒక్క రవ్వ తెలిసిన బండోళ్ల లచ్చుమ్మ.

అందరూ మాట్లాడుకోని, సుబ్బులు కొట్టం పక్కనే గుంత దీసి బూడ్చిపెట్టిరి. 'మన మద్దెన తిరుగుతాన్న ఒక మనిసి ఎల్లిపాయిందే?' అనే బాద ఆడున్న వాళ్లందరి మనసుల్లో ఉండ. సుబ్బుల్ని సాగనంపి అంటు పోవడానికి నీళ్లు పోసుకోవడంకోసం రెండు పర్లాంగుల దూరమున్న సుద్దబాయికాడికి పోయిరి.

సుద్దబాయికాడ నీళ్లు తోడుకుంటాండగనే సినుకులు పడబట్టె. అంతదాకా మోడంపట్టి వున్న ఆకాశం నుండి కుండపోతగా వాన కుర్స. వాన ఎంతకు తగ్గకపోడంతో అందరూ తడ్సుకుంటానే ఊళ్లోకి పోయిరి.

ఆ రోజంతా కుర్సిన వానకు మల్లా రోజు సగిలేరు పరవళ్లు తొక్కుతా పారతాండె. ■